

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత

ఖేల్‌కాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణకోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతీ భారతీయుడి బాధ్యతని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఇన్స్పెక్టర్ సంజీవ్ సిర్పి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించి ప్రాణాలర్పించిన వీరజవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 అక్టోబరు, 1959లో చైనా సరిహద్దుల్లో జరిగిన పోరాటంలో మృతి చెందిన వీరుల జ్ఞాపకార్థం అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. సమాజంలో శాంతి భద్రతల రక్షణకు ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వీరుడు ఓంకార్‌కు నివాళి



మాజీ ఎమ్మెల్యే ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మియాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండా ఎంసీపీఐ(యూ) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ గ్రేటర్ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ మాట్లాడుతూ తొలిదశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి ఓంకార్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, దశరథ్‌నాయక్, లక్ష్మి, నర్సింహ, గౌసియాబేగం, ఖైరునిషా బేగం, చాన్‌బీ, ముఖేశ్వరి, జేబునిషా బేగం, రాములు తదితరులు పాల్గొన్నారు.

వివిధ సర్కిళ్లలో చైన్‌మెన్ల బదిలీ

గచ్చిబౌలి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి ఒకే సర్కిల్‌లో పాతుకుపోయిన పట్టణ ప్రణాళికా విభాగం చైన్‌మన్లకు స్థానచలనం కలిగింది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు ఉపక్రమించిన శేరిలింగంపల్లి జోనల్ అధికారులు క్షేత్రస్థాయిలో దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సర్కిళ్లలో పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న చైన్‌మెన్లను ఆయా సర్కిళ్ల డీసీల నుంచి వచ్చిన చైన్‌మెన్ల పనితీరు నివేదికల ఆధారంగా బదిలీలు చేశారు. ఇందులో శేరిలింగంపల్లి సర్కిల్‌లో పనిచేస్తున్న చైన్‌మెన్‌లలో లక్ష్మీనారాయణను యూసఫ్‌గూడ సర్కిల్‌కు, జావీద్‌ను చందానగర్ సర్కిల్‌కు బదిలీ చేశారు. చందానగర్ సర్కిల్‌లో పనిచేస్తున్న ఐలయ్యను శేరిలింగంపల్లి సర్కిల్‌కి, కుమారస్వామిని పటాన్‌చెరు సర్కిల్‌కు బదిలీ చేశారు. పటాన్‌చెరు సర్కిల్‌లో పనిచేస్తున్న మల్లేశ్‌ను శేరిలింగంపల్లి సర్కిల్‌కు బదిలీ చేశారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్‌ను పటాన్‌చెరు సర్కిల్‌కు బదిలీ చేశారు. వీరందరిని తక్షణమే రిలీవ్ చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. జోన్ వ్యాప్తంగా నాన్ ఇంజనీర్లను సైతం బదిలీ చేసినట్లు జడ్సీ తెలిపారు.

వీల్‌చైర్ అందజేత



రామస్వామికి వీల్‌చైర్, నిత్యావసరాలను అందజేస్తున్న కార్పొరేటర్, సంస్థ ప్రతినిధులు

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ ఫేస్-2లో నివాసం ఉండే దండంపల్లి రామస్వామికి షుగర్ వ్యాధి కారణంగా ఇటీవల వైద్యులు సర్జరీ చేసి కాలు తీసివేశారు. నడవలేని స్థితిలో ఉన్న రామస్వామికి హోప్ అఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారి సహకారంతో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా వీల్‌చైర్, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్, భిక్షపతి, మధులత, మీరయ్య, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా వరాహస్వామి ఆలయ వార్షికోత్సవం

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వరాహస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో స్వామివారికి పంచామృతాభిషేక అర్చనలు, విశేషపూజలు, హోమం, ఘనంగా కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సుభాష్, కోశాధికారి అశోక్‌కుమార్, ఉప కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో గ్యార్వీ షరీఫ్



అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో మైనార్టీ సీనియర్ నాయకులు ఫారూఖ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో రవి, పోశెట్టి గౌడ్, ఖలీమ్, మజర్, శివ, సత్తార్, పండు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మియాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇందుకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. సైబర్ పరిధిలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రోజుకు 15 నుంచి 20 వరకు సైబర్‌క్రైం ఫిర్యాదులు అందుతున్నాయని, ఇందులో ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, చదువుకునే వారే మోసపోతున్నారని తెలిపారు. ప్రధానంగా నకిలీ పోలీసుల పేరుతో ఢిల్లీ, ముంబాయ్, బీహార్ నుంచి విడియోకాల్ ద్వారా మీపై కేసు నమోదయిందని బెదిరిస్తున్నారు. ఈ తరహా కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా పాత వస్తువులు కొనుగోలు విషయంలో ఆన్‌లైన్ పేమెంట్ విషయంలో గోల్‌మాల్ జరుగుతున్నాయని, అదేవిధంగా మీకు బహుమతులు వచ్చాయని, ఆన్‌లైన్ విడియోకాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆన్‌లైన్ పేమెంట్ మోసాలు జరిగితే వెంటనే సైబర్ క్రైం 1930 నెంబర్‌కు కాల్‌చేసి ఆ తర్వాత సైబర్‌క్రైంలో ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు.

చందానగర్‌లో మహిళ అదృశ్యం



లక్ష్మమ్మ

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ ఇందిరానగర్‌లో నివాసం ఉండే లక్ష్మమ్మ(50) నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడతుంది. ఈ నెల 12న ఉదయం ఇట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగులకు 'లైట్‌హౌస్' వెలుగులు



శిక్షణ పొందుతున్న యువత

- యువతకు అండగా నిలుస్తోన్న స్వచ్ఛంద సంస్థ
- నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పనకు చొరవ
- పుణేలో ప్రారంభం.. నాలుగు రాష్ట్రాల్లో సేవలు

ప్రేరణ

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపుతోంది ఓ స్వచ్ఛంద సంస్థ. ఇంటర్, డిగ్రీ, వివిధ కోర్సులు పూర్తిచేసి పలు కారణాలతో పైచదువులు చదవలేక.. ఉద్యోగాలు రాక నిరుత్సాహానికి గురవుతున్న యువతకు లైట్‌హౌస్ కమ్యూనిటీ సర్వీస్ ఫౌండేషన్ సంస్థ అండగా నిలుస్తోంది. 2005లో మహారాష్ట్రలోని పుణేలో గణేష్‌నటరాజన్, రుషి కలిసి ఈ సంస్థను ఏర్పాటు చేశారు. నిరుద్యోగ యువత తమకు ఇష్టమైన రంగాల్లో రాణించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలను సైతం చూపిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మురికివాడల్లో ఉన్న నిరుద్యోగ యువతను గుర్తించి.. వారు చెడు అలవాట్ల బారిన పడకుండా వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోంది. మహారాష్ట్రలోని 24 పట్టణాలతో పాటు ఒడిశా, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఈ సంస్థ నిర్విరామంగా కృషిచేసి సుమారు 25 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించింది.

చందానగర్‌లో శిక్షణ కేంద్రం

తెలంగాణలో మొదటి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని హైదరాబాద్‌లోని చందానగర్ హుడాకాలనీ జీహెచ్ఎంసీ నిర్మించిన సూపర్ మార్కెట్‌లో 2022లో ఏర్పాటు చేశారు. పలు రకాల ఐటీ కోర్సులతో పాటు ఇంటర్‌నెట్, బిజినెస్, డిజిటల్ మార్కెటింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, అకౌంట్స్ సహా సుమారు 50 రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఇప్పటి వరకు వెయ్యి మందికి పైగా శిక్షణ పొందగా.. 464 మందికి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించాయి.

అదే సంస్థలో ఉద్యోగం



ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సమయంలో ఫీజు చెల్లించలేక చదువు మానేశా. పాపిరెడ్డి కాలనీలో సంస్థ ప్రతినిధులు సర్వే చేస్తున్న సమయంలో నన్ను గుర్తించి ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చారు. రూ.15వేల వేతనంతో అదే సంస్థల్లో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్‌గా అవకాశం లభించింది. దీంతో కుటుంబ సభ్యులకు అండగా ఉంటూనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. -ముజీబ్, పాపిరెడ్డికాలనీ

కూలి పనులకు వెళ్లాలనుకున్నా



బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసిన నాకు ఎంత ప్రయత్నించినా ఉద్యోగం దొరకలేదు. కూలి పనులకు వెళ్లాలనుకుంటున్న సమయంలో ఫౌండేషన్ ప్రతినిధులు మా ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో మాట్లాడి శిక్షణ ఇచ్చారు. డిజిటల్ కంప్యూటర్స్ కోర్సు పూర్తి చేయగా ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగం లభించింది. - శిరీష

డిజైనర్‌గా..



డిప్లొమా చదివే సమయంలో ఆర్థిక ఇబ్బందులతో అమీన్‌పూర్‌కు వలస వచ్చాం. లైట్‌హౌస్ కమ్యూనిటీ సర్వీస్ ఫౌండేషన్ గురించి తెలుసుకుని శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం ఓ ఛానెల్‌లో డిజైనర్‌గా పనిచేస్తున్నా. - మధు, సదాశివపేట

సమాజ సేవ కోసమే ఉద్యోగానికి రాజీనామా



చిన్ననాటి నుంచే సమాజానికి సేవ చేయాలనే తపన ఉండేది. జీహెచ్ఎంసీ యూసీడీ విభాగంలో పనిచేస్తున్న సమయంలో 'రాజీవ్ యువకిరణాలు' కార్యక్రమంతో సమాజంపై అవగాహన పెరిగింది. విద్యతోనే మార్పు సాధ్యమని, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి వైపు మళ్లించాలనే ఆలోచనతో ఉద్యోగానికి రాజీనామా చేశా. ప్రస్తుతం చందానగర్ లైట్‌హౌస్ ఫౌండేషన్ కేంద్రం మేనేజర్‌గా పనిచేస్తున్నా. వేతనం తక్కువే అయినా సంతృప్తిగా ఉంది. - అకుల శ్రీనివాస్



ఎల్లమ్మచెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

ఎల్లమ్మచెరువులో రెండుకోట్ల ప్రజాధనం వృథా

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మచెరువు రూ.2 కోట్లతో చేపట్టిన సీవరేజీ డైవర్షన్ లైన్ పనులను బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ స్థానికులతో కలిసి పరిశీలించి ఫోన్‌లో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల ప్రజాధనంతో చేపట్టిన డ్రైనేజీ లైన్ ప్రాజెక్టు పనుల వద్ద సంబంధిత ఇంజనీర్‌కానీ, కాంట్రాక్టర్, జీహెచ్ఎంసీ అధికారులు ఎవరు లేకపోవడం బాధకరమన్నారు. పనులు నాణ్యాతా ప్రమాణాలతో జరుగతున్నాయో లేదో చూడాల్సిన అధికారులు ఇలా పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇది ముమ్మాటికీ నిధుల దుర్వినియోగమేనన్నారు. కూలీలుగా పనిచేసే వారే ఇంజనీర్ లేకుండా పైపులైను పనులు చేయడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్టర్ సబ్ క్రాంటాక్టర్‌కు ఇచ్చిన పనులు చేపడుతున్నప్పుడు కాంట్రాక్టర్‌కు ఎందుకు ప్రాజెక్టు అప్పజెప్పారో సంబంధిత అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎల్లమ్మ చెరువును సుందరీకరణ చేసి కబ్జాకు గురైన ప్రాంతాన్ని కూడా కాపాడాలని పేర్కొన్నారు.



కళాకారులతో శాస్త్రవేత్త ఎస్‌కె జా తదితరులు

సంగీత, సాహిత్య కచేరీలతో మానసిక ఆనందం

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సంగీత, సాహిత్య కచ్చేరీలు మానసిక ఆనందంతో పాటు శాంతిని ఇస్తాయని ప్రముఖ శాస్త్రవేత్త మిథాని సీఎండీ ఎస్‌కే జా అన్నారు. సోమవారం శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం 10వ వార్షికోత్సవం సందర్భంగా చందానగర్ అపర్ణలో వ్యవస్థాపకులు ఎంపాటి లక్ష్మీనారాయణశర్మ సంగీత కచేరి నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌కే జాతో పాటు పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత బాలత్రిపురసుందరీ, నంది అవార్డు గ్రహీత సురేష్‌మూర్తితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కచేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలత్రిపురసుందరీ శిష్య బృందంచే నవదుర్గ ఆవిష్కరణ కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకున్నాయి. ప్రముఖ గాయకుడు వినోద్‌బాబు ఆలపించిన గీతాలు అలరించాయి.

కార్యక్రమంలో అపర్ణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

గీతానగర్ మైక్రో ఇండస్ట్రీస్ అధ్యక్షుడి ఎన్నిక

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధి గీతానగర్‌లోని గీతానగర్ మైక్రో ఇండస్ట్రీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికయింది. గీతానగర్ అసోసియేసన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ఎన్నికలో అసోసియేషన్ అధ్యక్షుడిగా కల్లు ఉపేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా బి. శ్రీనివాసరావు కోశాధికారిగా కే.సంతోష్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవి కోసం ఉపేందర్‌రెడ్డికి పోటీగా వై.మధుసూదన్‌రెడ్డి బరిలో నిలువగా పోలైన 146 ఓట్లలో ఇద్దరికి సమానంగా(చెరో 73) ఓట్లు రావడంతో సభ్యుల సమక్షంలో డ్రా తీశారు. డ్రాలో ఉపేందర్‌రెడ్డి రెండో సారి అధ్యక్షుడిగా డిక్లేర్ చేశారు.

రెండో సారి అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉపేందర్‌రెడ్డిని, జనరల్ సెక్రటరీ, కోశాధికారిని బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో చంద్రపాల్, రాజిరెడ్డి, రాజు, సతీష్, విశ్వనాథ్, రేణు తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని చందానగర్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి టౌన్‌ప్లానింగ్ విభాగానికి-1, రెవెన్యూ-4, ఇంజనీరింగ్ విభాగం-2 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ తెలిపారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి

ఇంటర్వ్యూ...

జడ్సీ ఉపేందర్‌రెడ్డి



గచ్చిబౌలి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు కూడా సజావుగానే జరుగుతున్నాయని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం తో పని చేస్తున్నారని, వారి సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. వెస్ట్‌జోన్ పరిధిలోని సమస్యలు, అభివృద్ధి పనులపై "ఆంధ్రజ్యోతి" తో ఆయన ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఆంధ్రజ్యోతి: వెస్ట్‌జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది, ఏవిధంగా అదిగమిస్తారు?

జడ్సీ: ముఖ్యంగా శేరిలింగంపల్లిలో సమస్య తీవ్రంగా ఉందనేది వాస్తవం. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ సిబ్బంది కృషి చేస్తున్నారు. అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులను విస్తరించడం, ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేయడం, ఫ్రీలెఫ్ట్‌లను నిర్మించడం, అవసరమైన చోట్ల రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం.

లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద వర్షపునీరు నిలిచి రాకపోకలు నిలిచిపోతున్నాయి? ఏం చర్యలు తీసుకుంటారు?

శేరిలింగంపల్లిలో మూడు రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. పై అధికారులతో మాట్లాడి రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. త్వరలోనే అన్ని సమస్యలు కొలికి వస్తాయి.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది, మరికొన్ని ప్రాంతాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు లేవు

గతంలో జీహెచ్ఎంసీ కేటాయించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చాం. ఎక్కడైన అసంపూర్తిగా ఉంటే వాటిని పూర్తిచేసి నిర్వహణ సరిగా జరిగేలా చర్యలు తీసుకుంటాం. రద్దీ ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి చేస్తాం.

సమన్వయ కమిటీ సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదు, దీంతో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపణలు ఉన్నాయి.

నేను బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు సార్లు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారించాలని ఆదేశించా. అన్ని విభాగాల అధికారుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని మరింత అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం.

వెస్ట్‌జోన్ పరిధిలోని సర్కిళ్లలో అక్రమ నిర్మాణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఏళ్ల తరబడి టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారులు ఇక్కడే తిష్టవేసి ఉన్నారు. వారందరిని బదిలీ చేయడం జరిగింది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం. నోటీసులు ఇచ్చి కూల్చి వేస్తాం. అక్రమ నిర్మాణాలను గుర్తించి ప్రారంభ దశలోనే చర్యలు చేపడతాం.

అనధికారికంగా వెలుస్తున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. దీనిపై మీ స్పందన

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం, జీహెచ్ఎంసీ బాధ్యత. ఆ ప్రాంతాల నుంచి పన్నులు రూపంలో ఆదాయం వస్తుంది.



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారణ భక్తులు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లోని జగత్ రక్షక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. పలువురు స్వాములు అధిక సంఖ్యలో తరలివచ్చి పడిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప పాటలతో మార్మోగింది. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ప్రొఫెసర్లకు ఘన సన్మానం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రెండు యూనివర్సిటీలకు ఉపకులపతులుగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్లను వర్సిటీ ఉద్యోగులు, అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. పాలమూరు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన జీఎన్.శ్రీనివాస్‌ను వర్సిటీ ఉద్యోగుల సంఘం నేతలు ఘనంగా సన్మానించగా, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ (ఆర్‌జేయూకేటీ) ఇన్‌చార్జి వీసీగా నియమితులైన ప్రొ.గోవర్ధన్‌కు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పూలమొక్కను అందించి సత్కరించారు.

● ప్రొ.గోవర్ధన్‌కు అభినందనలు

కేపీహెచ్‌బీకాలనీ: బాసర ఆర్‌జేయూకేటి ఇన్‌చార్జి వీసీగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ గోవర్ధన్‌ను సోమవారం వర్సిటీ జేఏసీ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. పవన్ కుమార్, ఉదయ్, తేజ, గోపీనాథ్, శ్రావణ్, శ్రావణి, లిఖిత, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

● ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌కు..



ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

పాలమూరు విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌ను సోమవారం ఆయన వద్ద పీహెచ్‌డీ చేసిన వారు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డా.జగదీష్‌కుమార్, డా.రాజు, కె.నరేష్, డా.చంద్రమౌళి, సయ్యద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి

'ప్రజావాణి'లో అధికారులకు విజ్ఞప్తి చేసిన ప్రజలు


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 31 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. టౌన్‌ప్లానింగ్ 21, ఇంజనీరింగ్ 8, ఎలక్ట్రికల్ మూడు, శానిటేషన్‌కు సంబంధించి ఒకటి చొప్పున ఫిర్యాదులు చేశారు. ప్రధానంగా కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని అధికారులకు విన్నవించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, జోనల్ స్థాయి అధికారులైనా చొరవ తీసుకొని అడ్డుకట్ట వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌డబ్ల్యూఎం ఉదయ్‌కుమార్, ఏడీ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


సఫ్దర్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ సబీహాబేగం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తాగునీటి, భూగర్భ డ్రైనేజీ లైన్లు, గ్రేవ్ యార్డులు, సీసీ రోడ్ల వసతులతో అభివృద్ధి జరిగినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫ్దర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, మోయిజ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

గీతానగర్ మైక్రో ఇండస్ట్రీస్ అధ్యక్షుడి ఎన్నిక


ఉపేందర్‌రెడ్డిని సత్కరించిన మాజీ కార్పొరేటర్ నరేంద్రాచార్య

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధి గీతానగర్‌లోని గీతానగర్ మైక్రో ఇండస్ట్రీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికయింది. గీతానగర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ఎన్నికలో అసోసియేషన్ అధ్యక్షుడిగా కల్లు ఉపేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా బి.శ్రీనివాసరావు కోశాధికారిగా కే.సంతోష్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవి కోసం ఉపేందర్‌రెడ్డికి పోటీగా వై.మధుసూదన్‌రెడ్డి బరిలో నిలువగా పోలైన 146 ఓట్లలో ఇద్దరికి సమానంగా(చెరో 73) ఓట్లు రావడంతో సభ్యుల సమక్షంలో డ్రా తీశారు. డ్రాలో ఉపేందర్‌రెడ్డి రెండో సారి అధ్యక్షుడిగా డిక్లేర్ చేశారు. రెండో సారి అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉపేందర్‌రెడ్డిని, జనరల్ సెక్రటరీ, కోశాధికారిని బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్, రాజిరెడ్డి, రాజు, సతీష్, విశ్వనాథ్, రేణు తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ప్రొఫెసర్లకు ఘన సన్మానం


ప్రొఫెసర్ జీ.ఎన్.శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రెండు యూనివర్సిటీలకు ఉపకులపతులుగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్లను వర్సిటీ ఉద్యోగులు, అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. పాలమూరు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన జీఎన్.శ్రీనివాస్‌ను వర్సిటీ ఉద్యోగుల సంఘం నేతలు ఘనంగా సన్మానించగా, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ (ఆర్‌జేయూకేటీ) ఇన్‌చార్జి వీసీగా నియమితులైన ప్రొ.గోవర్ధన్‌కు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పూలమొక్కను అందించి సత్కరించారు.

● ప్రొ.గోవర్ధన్‌కు అభినందనలు

కేపీహెచ్‌బీకాలనీ: బాసర ఆర్‌జేయూకేటి ఇన్‌చార్జి వీసీగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ గోవర్ధన్‌ను సోమవారం వర్సిటీ జేఏసీ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. పవన్‌కుమార్, ఉదయ్, తేజ, గోపీనాథ్, శ్రావణ్, శ్రావణి, లిఖిత, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

● ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌కు..

పాలమూరు విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌ను సోమవారం ఆయన వద్ద పీహెచ్‌డీ చేసిన వారు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.జగదీష్‌కుమార్, డా.రాజు, కె.నరేష్, డా.చంద్రమౌళి, సయ్యద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

గాజులరామారం రూట్‌లో బస్సుల సంఖ్య పెంచాలి


బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

షాపూర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ షాపూర్‌నగర్, గాజుల రామారం చౌరస్తా బస్టాప్ వద్ద ఆటోలు నిలుపడంతో బస్సులు బస్టాప్‌లో నిలిపేందుకు వీలు లేకుండా పోతుంది. శ్రీనివాస్‌నగర్, చంద్రగిరినగర్, రోడామేస్త్రినగర్, గాజుల రామారం, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ చౌరస్తాలోనే బస్టాప్ వద్దే వేచి ఉంటారు. గంటల కొద్దీ ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉన్నా, సరైన సమయానికి బస్సులు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదనుగా ఆటో వాలాలు రెచ్చిపోతున్నారు. కనీసం రోడ్డుపై నిలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ప్రయాణికులను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు గురిచేసి, ఆటోలు ఎక్కించుకుంటున్నారు. ఈ బస్టాప్ వద్ద ఆటోవాలాల ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. బస్సు వస్తే, బస్టాప్‌లో నిలిపేందుకు స్థలం లేక ముందుకెళ్లి ఆపాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో గంటల కొద్దీ వేచి ఉన్న ప్రయాణికులు బస్సు కోసం వెళ్లే సరికి, డ్రైవర్లు ఆపకుండా పోవడంతో వెనుతిరిగి, విధిలేక ఆటోలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గంటకీ, అరగంటకీ వచ్చే బస్సులు ముందే జనంతో నిండి పోవడంతో ఎక్కేందుకు వీలుకాక అవస్థలు పడుతున్నారు. జీడిమెట్ల బస్సు డిపో మేనేజర్ స్పందించి, ఈ మార్గంలో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.

సర్టిఫికేట్ల కోసం నిరసన



కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్డులో ఉన్న ఐఎంఎంఎస్‌లో ఒకేషనల్ కోర్సు పూర్తి చేసినా సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని సోమవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ముందు విద్యార్థులు బైఠాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రూ.50 వేలు చెల్లించి కోర్సు పూర్తి చేసినా సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత విద్యార్థులు వాపోయారు. నిర్వాహకులను పిలించి మీ సమస్యకు రెండు, మూడు రోజుల్లో పరిష్కారం చూపుతామని పోలీసులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

- కేపీహెచ్‌బీకాలనీ

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మియాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇందుకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. సైబర్ పరిధిలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రోజుకు 15 నుంచి 20 వరకు సైబర్‌క్రైం ఫిర్యాదులు అందుతున్నాయని, ఇందులో ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, చదువుకునే వారే మోసపోతున్నారని తెలిపారు. ప్రధానంగా నకిలీ పోలీసుల పేరుతో ఢిల్లీ, ముంబాయ్, బీహార్ నుంచి విడియోకాల్ ద్వారా మీపై కేసు నమోదయిందని బెదిరిస్తున్నారు. ఈ తరహా కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా పాత వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ఆన్‌లైన్ పేమెంట్ విషయంలో గోల్‌మాల్ జరుగుతున్నాయని, అదేవిధంగా మీకు బహుమతులు వచ్చాయని, ఆన్‌లైన్ వీడియోకాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు జరిగితే సైబర్ క్రైం 1930కి కాల్‌చేసి ఆ తర్వాత సైబర్‌క్రైంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు.


వాటర్ ట్యాంక్ రోడ్డుపై నిలపడంతో ట్రాఫిక్ జామ్


ఫుట్‌పాత్ ముందు చిరు వ్యాపారుల బండ్లు

ఫుట్‌పాత్‌ల నిర్మాణంతో ఇరుకైన రోడ్డు

అక్రమ పార్కింగ్‌లతో ట్రాఫిక్ సమస్యలు
అధికారుల నిర్ణయంతో ప్రజలకు అవస్థలు


భాగ్యనగర్‌కాలనీలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడంతో కుచించుకుపోయిన రోడ్డు

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉన్నత స్థాయిలో ఉండే అధికారుల అనాలోచిత నిర్ణయాలతో క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నానాటికి పెరుగుతున్న వాహనాల వినియోగం.. రోడ్ల ఆక్రమణలతో రహదారులు కుంచించుకుపోతున్నాయి. దీనికి తోడు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రోడ్లు కుంచించుకుపోవడంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. కూకట్‌పల్లి జోన్ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలోని భాగ్యనగర్ ఫేజ్-1, కేపీహెచ్‌బీలోని పలు కీలక రహదారులు పూర్తిగా ఇరుకుగా మారాయి.

నగరంలో చాలాచోట్ల 60 అడుగులు, అంతకు పైన విస్తీర్ణం గల రహదారులు ఉన్నాయి. వీటితో పాటు కాలనీలు, బస్తీల్లో చిన్నచిన్న రోడ్లు ఉన్నాయి. అయితే రోడ్లకిరువైపులా ఫుట్‌పాత్, డివైడర్లు నిర్మించేందుకు గత ప్రభుత్వ హయాంలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. అయితే ఈ నిర్ణయం చిన్నచిన్న రోడ్లు ఉన్న కాలనీల్లో సమస్యలను తెచ్చిపెట్టాయి. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో ఎటువంటి పరిశీలన చేయకుండానే పనులు చేయాలని నిర్ణయించారు. రోడ్లకు ఇరువైపులా ఇప్పటికే కొంత ఆక్రమణలకు గురికాగా వాటిలోనే రెండు వైపులా అయిదు అడుగుల మేర ఫుట్‌పాత్‌లు నిర్మించారు. మధ్యలో రెండు అడుగుల మేర డివైడర్ల నిర్మాణాలను చేపట్టారు. అయితే చిన్న రోడ్డుకి ఇరువైపులా వ్యాపార వాణిజ్య కేంద్రాలకు అనుమతులు ఇచ్చే సమయంలో వాటి పార్కింగ్‌పై దృష్టి సారించకుండా ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తున్నారు. దీంతో ఆయా వాణిజ్య కేంద్రాలకు వచ్చే ప్రజలు తమ వాహనాలను ఫుట్‌పాత్‌లను దాటి రోడ్లపై నిలుపుతుండటంతో దారి మరింత ఇరుకుగా మారింది. ఫలితంగా ద్విచక్రవాహనాలు రహదారి దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ అవసరాల కోసం దుకాణాలకు వచ్చే వారు తమ వాహనాలను రోడ్లపై నిలుపుతున్నారు. దీంతో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. పాదచారుల భద్రత కోసం ఫుట్‌పాత్‌ల నిర్మాణం సరైనదే అయినా క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిని చూడకుండా నిర్మాణాలను చేపడుతుండటంతో కాలనీ రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి. ప్రధానంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ రహదారులపై రద్దీ అధికంగా ఉండడంతో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. చిన్న రోడ్లపై ఫుట్‌పాత్‌లు, డివైడర్ల నిర్మాణం చేపట్టే విషయాన్ని పునరాలోచించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా అధికారులు నిర్ణయాలను తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

అధికారులకు ముందుచూపు అవసరం



అధికారులు వాస్తవికంగా ఆలోచించకుండా తీసుకునే నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారుతున్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా అధికారులు నిర్ణయాలు ఉండాలి. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ భాగ్యనగర్‌కాలనీ వంటి ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు ఏర్పాటుతో ఎటువంటి ఉపయోగం లేకపోగా మరిన్ని ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు ఇకనైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది.

- పవన్, జయనగర్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

టమాట	రూ.39	ఉల్లిగడ్డ	రూ.50
వంకాయ	రూ.35	మామిడికాయ	రూ.15-20
బెండకాయ	రూ.50	అరటికాయ	రూ.8-9
పచ్చిమిర్చి	రూ.45	చామగడ్డ	రూ.45
బజ్జి మిర్చి	రూ.75	ముల్లంగి	రూ.4-5
కాకరకాయ	రూ.38	చిలగడదుంప	రూ.40
బీరకాయ	రూ.50	గుమ్మడికాయ	రూ.30
క్యాబేజీ	రూ.25	నిమ్మకాయలు	రూ.50-60
బీన్స్	రూ.125	మునగకాయలు	రూ.8-10
క్యారెట్	రూ.40	బొప్పాయి	రూ.40
గోబిపువ్వు	రూ.18	పుట్టగొడుగులు	రూ.40
దొండకాయ	రూ.37	ఎండుమిర్చి	రూ.220
చిక్కుడుకాయ	రూ.65	అల్లం	రూ.160
గోరుచిక్కుడు	రూ.45	వెల్లుల్లి	రూ.380
బీట్‌రూట్	రూ.31	చింతపండు	రూ.140
క్యాప్సికం	రూ.75	పండుమిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.37	ఉసిరి	రూ.80
కీర	రూ.21	కరివేపాకు	రూ.70
దోసకాయ	రూ.35	పర్వల్	రూ.45
సొరకాయ	రూ.25	పల్లికాయ	రూ.65
పొట్లకాయ	రూ.18	లోబా	రూ.40
కంద	రూ.60	ఆ కాకరకాయ	రూ.120
ఉల్లిపొరక	రూ.45		

ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


ప్రార్థనల్లో ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఫతేనగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమీనగర్‌లోని అరబ్బాబాబా సందల్ దర్గాలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పాల్గొని ముస్లిం, మజీద్ పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ మతసామరస్యాలకు ప్రతీకగా హైదరాబాద్ మహానగరం నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భిక్షపతి, సలావుద్దీన్, భాగయ్య, సురేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతం

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా


రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 పరీక్ష సోమవారం ప్రశాంతంగా పూర్తయింది. కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా కేంద్రం ఏర్పాటు చేశారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా, డీసీపీ సురేష్‌కుమార్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష పూర్తి చేయాలని కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కూకట్‌పల్లి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించారు. మొత్తం 118 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా.. 23 హాజరుకాలేదు. 95 మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

రెయిన్‌బోలో ప్రశాంతం

బాలానగర్: చింతల్ డివిజన్ పరిధి పాపయ్యయాదవ్ నగర్ రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ(కోడ్-43) కాలేజీ, రెయిన్‌బో జూనియర్ కాలేజీ(కోడ్-44) లో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 21 నుంచి 27 వరకు పరీక్షలు పూర్తయ్యే వరకూ పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రం నుంచి 200 మీటర్ల వరకు ఐదుగురికి మించి ఉండరాదని పోలీసులు హెచ్చరించారు. రెయిన్‌బో డిగ్రీ కాలేజీలో 934 మంది పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా, 582 మంది హాజరయ్యారు. రెయిన్‌బో జూనియర్ కాలేజీలో 960 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 621 మంది మాత్రమే పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాన్ని మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సెంటర్ వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సీఐ నర్సింహరాజును అడిగి తెలుసుకున్నారు.


పరీక్ష రాసేందుకు వస్తున్న దివ్యాంగులు

మహిళ అదృశ్యం



చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ ఇందిరానగర్‌లో నివాసం ఉండే లక్ష్మమ్మ(50) నాలుగు నెలల నుంచి అనారోగ్యతో బాధపడతుంది. ఈ నెల 12న ఉదయం ఇట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణికి ఫిర్యాదులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని చందానగర్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి టౌన్‌ప్లానింగ్ విభాగానికి-1, రెవెన్యూ-4, ఇంజనీరింగ్ విభాగం-2 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ తెలిపారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.

సంగీత, సాహిత్య కచేరీలతో మానసిక ఆనందం



కళాకారులతో శాస్త్రవేత్త ఎస్‌కె జా తదితరులు

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సంగీత, సాహిత్య కచ్చేరీలు మానసిక ఆనందంతో పాటు శాంతిని ఇస్తాయని ప్రముఖ శాస్త్రవేత్త మిధాని సీఎండీ ఎస్‌కే జా అన్నారు. సోమ వారం శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం 10వ వార్షికోత్సవం సందర్భంగా చందానగర్ అపర్ణలో వ్యవస్థాపకులు ఎంపాటి లక్ష్మీనారాయణశర్మ సంగీత కచేరి నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌కే జాతో పాటు పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత బాలత్రిపురసుందరీ, నంది అవార్డు గ్రహీత సురేష్‌మూర్తితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కచేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలత్రిపురసుందరీ శిష్య బృందంచే నవదుర్గ ఆవిష్కరణ కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకున్నాయి. ప్రముఖ గాయకుడు వినోద్ బాబు ఆలపించిన గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అపర్ణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మచెరువులో రెండుకోట్ల ప్రజాధనం వృథా


చెరువు వద్ద పనులు పరిశీలిస్తున్న కుమార్‌యాదవ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మచెరువు రూ.2 కోట్లతో చేపట్టిన సీవరేజీ డైవర్షన్ లైన్ పనులను బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ స్థానికులతో కలిసి పరిశీలించి ఫోన్‌లో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల ప్రజాధనంతో చేపట్టిన డ్రైనేజీ లైన్ ప్రాజెక్టు పనుల వద్ద సంబంధిత ఇంజనీర్‌కానీ, కాంట్రాక్టర్, జీహెచ్ఎంసీ అధికారులు ఎవరు లేకపోవడం బాధాకరమన్నారు. పనులు నాణ్యాతా ప్రమాణాలతో జరుగతున్నాయో లేదో చూడాల్సిన అధికారులు ఇలా పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇది నిధుల దుర్వినియోగమేనన్నారు. కూలీలుగా పనిచేసే వారే ఇంజనీర్ లేకుండా పైపులైను పనులు చేయడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్టర్ సబ్ క్రాంటాక్టర్‌కు ఇచ్చిన పనులు చేపడుతున్నప్పుడు కాంట్రాక్టర్‌కు ఎందుకు ప్రాజెక్టు అప్పజెప్పారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.

అనుబంధాలకు వారధులు

అన్నింటికీ ఆలంబనగా ఉంటున్న స్నేహితులు


దోస్త్ మేరా దోస్త్

బాలానగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అమ్మాయి ప్రేమ దక్కలేదని నిర్వేదంతో ఉన్నప్పుడు ఊరుకో మామ.. ఆ అమ్మాయికి అదృష్టం లేదంటూ ఊరడింపు.. ఈ రోజు డ్రెస్ అదిరింది కాకా ఏంటి విశేషం అంటూ మజాక్ చేయడం. బోర్ కొడుతోంది బ్రో ఓ చాయ్ తాగుదామా అని సేదతీరడం.. ఇలాంటి మాటలు స్నేహితుల మధ్య మామూలైంది. ముస్తఫా.. ముస్తఫా.. కాలం నీ నేస్తం ముస్తఫా, ఉన్నది ఒకటే జిందగి.. చూసేద్దాం దాని సంగతి అంటూ స్నేహితుల మధ్య ఉన్న బంధాన్ని చాటి చెప్పిన సినీ గీతాల్లో సైతం స్నేహితుల మధ్య ఉన్న అనుబంధాన్ని సినీ రచయితలు చాటి చెప్పారు. అందుకేనేమో ఒకప్పుడు స్నేహితుల మధ్య ఉన్న బంధం కాలేజీ వరకే ఉంటే ప్రస్తుత ఎలాంటి బంధుత్వం లేకున్నా వరుస పిలుపులతోనే బంధాలను పెనవేసుకుంటూ.. స్నేహితుల కుటుంబీలకు స్నేహంతో అనుబంధాల వారధులు కడుతూ కుటుంబ సభ్యులతో మమేకమౌతున్నారు. ఒకప్పుడు ఒరేయ్ ఏరా.. అనుకుంటూ అవసరమైతే పేర్లు పెట్టుకుని పిలిచే యువకులు నేడు పిలుపులోను కొత్తదన్నాని చాటుతూ ఆత్మీయతలను పెంపొందించుకుంటున్నారు. గతంలో స్నేహితులు అరేయ్.. ఏంట్రా అంటూ పిలుచుకోవడం ఎక్కువగా కనిపించేది. ఉన్నత చదువులు చదువుతున్న వారు, ఇతర యువకులు ఇదివరకు భయ్యా.. అన్నా.. అంటూ పిలుచుకోవడం కనిపించేది. ప్రస్తుతం కొత్త వరుసలు మామా.. కాకా.. బావ, బ్రో అంటూ ఆప్యాయతల మధ్య స్నేహ సంబంధాలను కొనసాగిస్తున్నారు. నవ్విస్తూ అల్లరి చేస్తూ అందరిని ఆటపట్టించే వారిని మామా, బావ అని సంబోదిస్తూ అతనిపై ఉన్న ప్రేమను గౌరవాన్ని చాటుతున్నారు. వయస్సులో కాస్త తేడాలున్నా మిత్రులు సహజంగా ఉంటారు కాబట్టి బంధుత్వాలను పంచే వరుసలతో మైత్రిని పంచుకుంటున్నారు. పేరుపెట్టి పిలుచుకోవడం కంటే ఇలా వరుసలతో పిలుచుకోవడంలో ఆప్యాయత, సరదా ఉంటుందని వారు చెబుతున్నారు. ఇలాంటి వరుసలతో స్నేహాన్ని కొనసాగిస్తున్న తాము కళాశాలలను వదిలిన అనంతరం కూడా అదే బంధాన్ని సాగిస్తూ కుటుంబసభ్యుల్లో ఒక్కరిగా కలిసి పోతామని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు నేటి కాలం స్నేహితులు.


సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న సీఐ మల్లేశం

పోలీసులకు వ్యాసరచన పోటీలు

జీడిమెట్ల, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి 'పోలీసుగా నా జీవితం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. వారం రోజులపాటు వివిధ అంశాలపై సిబ్బందికి పోటీలు ఉంటాయని తెలిపారు.

ప్రశాంతంగా గ్రూప్-1 మొదటిరోజు పరీక్ష

● మేడ్చల్ జిల్లాలో 5,779 మంది గైర్హాజరు

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 21(ఆంధ్ర జ్యోతి ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రూప్-1 మెయిన్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సోమవారం జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాల్లో 17,779 మంది అభ్యర్థులకు గాను 5,779 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 12000 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులు సోమవారం ఉదయం నుంచే పరీక్షా కేంద్రాల్లోకి చేరుకున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డిలు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి హాల్‌లో 24 మంది అభ్యర్థులు మాత్రమే ఉండేలా ఏర్పాట్లు చేశారు.


చింతల్ రెయిన్‌బో కాలేజీలో సెంటర్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా


పరీక్ష రాయడానికి లోపలికి వెళుతున్న విద్యార్థులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసాయి. దూలపల్లి సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజీ కేంద్రం వద్ద పేట్‌బషీరాబాద్ పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించారు.

984 మంది విద్యార్థులకు గాను 632మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అదేవిధంగా చింతల్ రెయిన్‌బో కాలేజీలో నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. బాలానగర్ ఏసీపీ హన్మంతరావు పర్యవేక్షించారు.

క్వారీలకు బలైపోతున్న బతుకులు

● నిబంధనలకు విరుద్ధంగా క్వారీల తవ్వకం
● తిరిగి పూడ్చటంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
● ప్రమాదాలు జరిగినప్పుడే మేల్కొంటున్న అధికారులు


బాలయ్యబస్తీలో ప్రమాదాలు జరిగిన క్వారీ

గాజులరామారం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో, ఈత సరదా, చేపలు పట్టేందుకు, సెల్ఫీమోజు, బట్టలు ఉతికేందుకు వెళ్లిన మహిళలు, సెలవుల్లో స్నేహితులతో కలిసి క్వారీని చూసేందుకు వెళ్లిన విద్యార్థులు ఇలా సందర్భం ఏదైనా క్వారీ గుంతలో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యబస్తీ, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్‌ల్లో ఉన్న క్వారీగుంతల్లో ప్రమాదవ శాత్తు పడి, ఎంతో మంది చనిపోతున్నా, అధికారులకు, నాయకులకు కనువిప్పు కలుగడం లేదు.

గాలిలో కలుస్తున్న ప్రాణాలు

క్వారీలను లీజ్‌కు తీసుకున్న కాంట్రాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా ఇష్టానురీతిలో నిబంధనలకు విరుద్ధంగా క్వారీలను తవ్వి, లీజుకాలం ముగియగానే అలానే వదిలేసి వెళ్లపోతున్నారు. కానీ ఈ క్వారీలకు సమీపంలో ఉన్న బస్తీల ప్రజల పాలిట ఇవి మృత్యు క్వారీలుగా మారుతున్నాయి. బాలయ్యబస్తీకి చెందిన ఓ కుటుంబం నూతనంగా ఇల్లు కట్టుకొని, చుట్టాలను పిలిచి, గృహప్రవేశం చేసిన మరుసటి రోజు ఫంక్షన్‌కు వచ్చిన అతిథులు బస్తీకి సమీపంలో ఉన్న క్వారీలో బట్టలు ఉతకడానికి వెళ్లి, కాలు జారి ప్రమాదవశాత్తు అందులో పడి, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. అలాగే మద్యం మత్తులో ఇంట్లో భార్యతో గొడవ పడి మనఃస్థాపంతో ఓ భర్త క్వారీలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ మహిళ తమ పిల్లలతో కలిసి బట్టలు ఉతికేందుకు వెళ్లి, కాలుజారి అందులో పడి ప్రాణాలు కోల్పోయింది. గత సంవత్సరం దసరా పండుగ రోజున బాలయ్య బస్తీకి చెందిన వ్యక్తి మద్యం మత్తులో క్వారీలోకి దిగుతుండగా అతన్ని కాపాడేందుకు భార్య వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయి, అందులో పడి మరణించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు బాలయ్య బస్తీలోనే 30 మందికి పైగా క్వారీలో పడి మృతి చెందడం విధితమే. కైసర్‌నగర్‌లో ఉన్న క్వారీలో చంద్రగిరినగర్, కైసర్ నగర్‌కు చెందిన విద్యార్థులు స్కూల్‌కు సెలవులు రావడంతో స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్లి, స్నేహితులు క్వారీలో ఈత కొడుతుండగా ఒడ్డున ఉన్న విద్యార్థి కాలు జారీ ప్రమాదవశాత్తు క్వారీలో పడి మరణించాడు.

క్వారీలో శవాలను తీయడానికి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

ఈ క్వారీల్లో పడి మరణించిన వారిని బయటకు తీయడానికి రెవెన్యూ పోలీస్ అధికారులు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను పిలిపిస్తున్నారు. ఈ బృందాలు గంటల కొద్దీ శ్రమించి, క్వారీలు పడిన శవాలను గాలించినా ప్రయోజనం లేకుండా పోవడంతో సముద్రాల్లో లోతును అంచనా వేసే పరికరాలతో, ఈ క్వారీ లోతును అంచనా వేసి, అధునాతన టెక్నాలజీ కెమెరాలు, బోటుల సహాయంతో వెలికి తీస్తున్నారు.


క్వారీలో పడి మృతి చెందిన వారిని బయటకు తీసేందుకు వెళుతున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందం (ఫైల్)

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



బాలయ్య బస్తీ సమీపంలో ఉన్న క్వారీలు ఎంతో మంది అందులో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. వర్షం వస్తే, క్వారీలన్నీ నిండుకుండలా మారుతున్నాయి. అందులో బట్టలు ఉతికేందుకు వెళ్లి మహిళలు పడి చనిపోతున్నారు. - చిన్నా, బాలయ్యబస్తీ

క్వారీలను మూసి వేయాలి



చుట్టుపక్కల ప్రాంతాల నుంచి క్వారీలో చేపలు పట్టేందుకు వచ్చి జారి పడి అందులో పడుతున్నారు. అలాగే అధికారులు, ప్రమాదాలు జరిగినప్పుడే వచ్చిచూస్తున్నారు. కానీ, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టడం లేదు. అధికారులు స్పందించి ఈ క్వారీలను మూసి వేయాలి.

- శ్యామ్‌సుందర్, బాలయ్యబస్తీ

అధికారులకు, నాయకులకు పట్టదా?

క్వారీల్లో ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నా అధికారులకు, నాయకులకు పట్టడంలేదు. ప్రమాదాలు జరిగినప్పుడే వచ్చి, త్వరలోనే ఈ క్వారీల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీలు ఇస్తున్నారు. ఆ తరువాత హామీలన్నీ నీటి మూటలుగా మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

రసాభాసగా ముగిసిన ప్రజావాణి

కుత్బుల్లాపూర్, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ధర్నాలు, ఆందోళనలతో రసాభాసగా ముగిసింది. ఉప కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి, నిర్లక్ష్యానికి నిరసనగా సీపీఐ నాయకులు కార్యాలయం ఆవరణంలోనే ఆందోళనకు దిగారు. అదేవిధంగా సుభాష్‌నగర్ డివిజన్ అపురూపాకాలనీలో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని పూర్తిచేయడంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, స్టేడియం ముందు కబ్జాకు గురైన స్థలాలను వదిలేసి కాంపౌండ్ వాల్ నిర్మించడానికి ఇంజనీరింగ్ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వల్లభనేని రమణ ఆధ్వర్యంలో సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ్మకు వినతిపత్రాన్ని అందచేశారు. అదేవిధంగా సూరారంకాలనీ ఓంజెండా వద్ద ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఆరు అంతస్థుల భవనం నిర్మించినా చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక నాయకుడు పందిరి యాదగిరి అధికారులను ప్రశ్నించారు.

ఎంతో కాలంగా షాపూర్‌నగర్‌లో అడ్డాకూలీలుగా బతుకుతున్న వారికి సరైన స్థలం చూపించి అడ్డా నిర్మించాలని కోరుతూ సీపీఎం నాయకులు కీలుకాని లక్ష్మణ్ వినతిపత్రాన్ని అందించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లో రోడ్డును ఆక్రమిస్తూ షెడ్‌లు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సీపీఐ నాయకులు ఏసురత్నం, ఉమామహేష్, సీపీఎం నాయకులు కీలుకాని లక్ష్మణ్ ఆరోపించారు. గాజులరామారం సర్కిల్‌లో 3 టౌన్ ప్లానింగ్, ఒకటి ట్యాక్స్ విషయంలో వినతిపత్రాలు అందాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని అనేక ప్రాంతాల్లో రోడ్లు దారుణంగా మారాయని, వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఉప కమిషనర్ నర్సింహ్మ అనుసరిస్తున్న మెతక వైఖరితోనే వివిధ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా, అవినీతిమయంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.


టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుకు నిరసనగా ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్‌లో

మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 55 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతిలు ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి లో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

పోలీసులకు వ్యాసరచన పోటీలు


సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న సీఐ మల్లేశం

జీడిమెట్ల, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి 'పోలీసుగా నా జీవితం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. వారం రోజులపాటు వివిధ అంశాలపై సిబ్బందికి పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

గాజులరామారం రూట్‌లో బస్సుల సంఖ్య పెంచాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ షాపూర్‌నగర్, గాజుల రామారం చౌరస్తా బస్టాప్ వద్ద ఆటోలు నిలుపడంతో బస్సులు బస్టాప్‌లో నిలిపేందుకు వీలు లేకుండా పోతుంది. శ్రీనివాస్‌నగర్, చంద్రగిరినగర్, రోడామేస్త్రీనగర్, గాజులరామారం, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ చౌరస్తాలోనే బస్టాప్ వద్దే వేచి ఉంటారు. గంటల కొద్దీ ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉన్నా, సరైన సమయానికి బస్సులు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదనుగా ఆటో వాలాలు రెచ్చి పోతున్నారు. కనీసం రోడ్డుపై నిలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ప్రయాణికులను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు గురిచేసి, ఆటోలు ఎక్కించుకుంటున్నారు. ఈ బస్టాప్ వద్ద ఆటోవాలాల ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. బస్సు వస్తే, బస్టాప్‌లో నిలిపేందుకు స్థలం లేక ముందుకెళ్లి ఆపాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో గంటల కొద్దీ వేచి ఉన్న ప్రయాణికులు బస్సు కోసం వెళ్లే సరికి, డ్రైవర్లు ఆపకుండా పోవడంతో వెనుతిరిగి, విధిలేక ఆటోలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గంటకీ, అరగంటకీ వచ్చే బస్సులు ముందే జనంతో నిండి పోవడంతో ఎక్కేందుకు వీలు కాక అవస్థలు పడుతున్నారు. జీడిమెట్ల బస్సు డిపో మేనేజర్ స్పందించి, ఈ మార్గంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.

భారీ వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే రహదారిలో భారీ వాహనాలను నిలుపడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. జీడిమెట్ల బస్సు డిపో ఎదురుగా ఉన్న గాజులరామారం వెళ్లే దారిలో సూపర్‌మ్యాక్స్ కంపెనీ పక్కన రోడ్డుపై లోడ్‌తో ఉన్న భారీ వాహనాలు, కంటైనర్లు నిలుపడంతో ఈ రోడ్డున వెళ్లే వాహనదారులు, పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక్కోసారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ రోడ్డు జీడిమెట్ల ఫేజ్-4లో ఉండటం వల్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారు వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపైనే నిలిపిన భారీ వాహనాలు


● రాజీనామా

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన కందాడి జోత్స్న శివారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరికి రాజీనామా పత్రాన్ని అందజేశారు.

- జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)


● వినతిపత్రం

మహాదేవపురం కాలనీ సర్వే నంబరు 329/4, 10 లలో ఉన్న ప్లాట్లలో కొత్తగా ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ప్రజావాణిలో మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గాజులరామారం డీసీ మల్లారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు

- గాజులరామారం (ఆంధ్రజ్యోతి)

మెట్రోను నార్త్ హైదరాబాద్ వరకు విస్తరించాలి

దుండిగల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మెట్రో విస్తరించాలని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నార్త్ హైదరాబాద్‌లోని సుచిత్రా, కొంపల్లి, కండ్లకోయ, మేడ్చల్, కార్ఖానా, తిరుమలగిరి, లాల్‌బజార్, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, శామీర్‌పేట ఏరియాలకు మెట్రో సౌకర్యం కల్పించాలని ఆయనకు వివరించారు. దీనిపై మైనంపల్లి స్పందిస్తూ ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్రో సాధన సమితి సభ్యులు మహేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, చిరంజీవి, భూపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.


మైనంపల్లి హన్మంతరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మెట్రో సాధన సమితి సభ్యులు

వరద కాలువపైనే మరో నాలా

● చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న రోడ్డు
● అధికారుల సమన్వయ లోపమే కారణం

షాపూర్‌నగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కొండనాలుకకు మందు వేసే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా అధికారుల సమన్వయ లోపం కారణంగా గతంలో ఉన్న వరద కాలువ పైనే మరో నాలా నిర్మించడంతో సూరారం ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికే చెరువుగా మారుతుంది. సూరారం కట్టమైసమ్మ లింగం చెరువుకి దిగువనున్న కాలనీ నుంచి వచ్చే వర్షపు నీరు, మురుగు నీరు వెళ్లేందుకు 30 సంవత్సరాల క్రితం ఆర్‌అండ్‌బీ అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి, ప్రధాన రహదారి పక్కనే వరదనీటి కాలువ నిర్మించారు. ఈ నాలా సిద్దివినాయక్‌నగర్, చుట్టు పక్కల జనవాసాల నుంచి వచ్చే నీరు వెళ్లేందుకు వీలుగా కట్టమైసమ్మ చెరువు అలుగు వరకు నిర్మించారు. అప్పటి ఆర్‌అండ్‌బి అధికారుల అవగాహన లోపంతో, ఈ వరద కాలువ కింద ఉన్న కల్వర్టులను చూడకుండానే కాలువ నిర్మించారు. దీనిని పరిగణలోకి తీసుకోకుండానే కొత్తగా జీహెచ్‌ఎంసీ అధికారులు 6.5 లక్షలు వెచ్చించి వరద కాలువ పైనే మరో నాలా నిర్మించారు. వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా ఇనుప జాలీలు వేయకుండా చిన్న చిన్న రంధ్రాలు ఉన్న సిమెంట్ మ్యాన్‌హోల్స్‌ను వేశారు. ఈ రంధ్రాలు చెత్తా, చెదారం, మట్టితో మూసుకుపోయి చిన్నపాటి వర్షం పడగానే రహదారి చెరువులా మారుతుంది. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారి చెరువులా మారడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. లక్షలు వెచ్చించి నిర్మించిన నాలాలు ఉపయోగపడకపోవడంతో అధికారుల తీరుపై జనం మండిపడుతున్నారు. ముందు వేసిన వరద కాలువ పూర్తిగా నిరుపయోగంగా మారిందని, పైన వేసిన నాలాకు మరమ్మత్తులు చేపట్టి, ముంపుకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


మూసుకుపోయిన ఆర్‌అండ్‌బి వారు గతంలో నిర్మించిన నాలా

ఎల్లమ్మచెరువులో రెండుకోట్ల ప్రజాధనం వృథా

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మచెరువు రూ.2 కోట్లతో చేపట్టిన సీవరేజీ డైవర్షన్ లైన్ పనులను బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ స్థానికులతో కలిసి పరిశీలించి ఫోన్‌లో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల ప్రజాధనంతో చేపట్టిన డ్రైనేజీ లైన్ ప్రాజెక్టు పనుల వద్ద సంబంధిత ఇంజనీర్‌కానీ, కాంట్రాక్టర్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎవరు లేకపోవడం బాధాకరమన్నారు. పనులు నాణ్యాతా ప్రమాణాలతో జరుగుతున్నాయో లేదో చూడాల్సిన అధికారులు ఇలా పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. కాంట్రాక్టర్ సబ్ క్రాంటాక్టర్‌కు ఇచ్చిన పనులు చేపడుతున్నప్పుడు కాంట్రాక్టర్‌కు ఎందుకు ప్రాజెక్టు అప్పజెప్పారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.


చెరువు వద్ద పనులు పరిశీలిస్తున్న కుమార్‌యాదవ్

గజలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

● కె.పి.విశాల్‌గౌడ్

జీడిమెట్ల, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): గజలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేపీ.విశాల్‌గౌడ్ కోరారు. సుభాష్‌నగర్ డివిజన్‌లోని ఆయామాత దేవాలయం వద్ద ఒడిశా సరబోజనైనా గజలక్ష్మీపూజ 11వ వార్షికోత్సవ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అనిరుద్, తపనపాండే, పంచు, బిజిలి కృష్ణ, వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌విలాస్‌సింగ్ పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న విశాల్‌గౌడ్

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

అల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో కొనగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ సబీహాబేగం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తాగునీటి, భూగర్భ డ్రైనేజి లైన్లు, గ్రేవ్ యార్డ్‌లు, సీసీ రోడ్ల వసతులతో అభివృద్ధి జరిగినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫ్దర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, మోయిజ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


సఫ్దర్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

శివశివాని ఇన్‌స్టిట్యూట్‌లో నేడు 29వ స్నాతకోత్సవం

దుండిగల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): శివ శివాని ఇన్‌స్టిట్యూట్‌లో నేడు 29వ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నారని, విద్యా సంస్థల అధ్యక్షుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆర్టీ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 140 మంది విద్యార్థులకు పట్టా ప్రదానం చేస్తారని, ప్రతిభ కనబరిచిన వారికి బంగారు పతకం, నగదు బహుమతులు అందిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా కె.చీఫ్ జర్నల్ మేనేజర్ నవీన్‌చరణ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు పాల్గొంటారన్నారు.

మతోన్మాదులను శిక్షించాలి

● హిందూ సంఘాలు

దుండిగల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడివద్ద నిరసన తెలుపుతున్న హిందువులపై పోలీసులు జరిపిన దాడికి నిరసనగా ప్రగతినగర్‌లో హిందూ సంఘాలు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్న మతోన్మాదులను వెంటనే శిక్షించాలన్నారు, దాడులు జరిగిన ప్రతిసారి ప్రభుత్వ పెద్దలు, పోలీసులు నిందితులపై పిచ్చివాళ్లనే ముద్ర వేసి కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హిందూవులంతా ఏకమై మతోన్మాద శక్తులను అడ్డుకొని, సనాతన ధర్మపరిరక్షణకు పాటు పడాలని కోరారు. ప్రగతినగర్ అల్లూరిసీతారామరాజు విగ్రహం నుంచి మొదలైన ర్యాలీ ఏనుగుల బొమ్మ, కోతుల బొమ్మలు, నెమలి బొమ్మల చౌరస్తాల మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఎంఆర్ఎస్ రాజు, నాగిశెట్టి శేషారావు, చక్రధర్, రామచంద్రనాయక్, సత్యనారాయణ, విజయ్, ధనుంజయ్ పాల్గొన్నారు.



ప్రగతినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాలు